క్లుప్తంగా

29 ఆటోలకు జరిమానాలు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న 29 ఆటోలకు రూ.3,900 జరిమానాను ఎస్సై మహేష్ ఆదివారం విధించారు. అలాగే మూడు చలాన్లు పెండింగ్‌లో ఉన్న మరో 14 మంది వాహనదారుల నుంచి రూ.8 వేలను వసూలు చేశారు. సౌత్ రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి పర్యవేక్షణలో వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని హెచ్చరించారు. ఇలాగే కొనసాగిస్తే ఆటోను సీజ్ చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఏఎస్సైలు దయాల్‌సింగ్, రమేష్‌బాబు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఖలీల్‌వాడిలో గల ఒక అపార్టమెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న బిల్లా రవికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యకు బ్రెస్ట్ క్యాన్సర్ సోకడంతో ఆపరేషన్ చేశారు. టెస్టులు, మందులకు డబ్బులు లేకపోవడంతో శ్రీలక్ష్మిచేయూత సేవా సమితిని ఆశ్రయించారు. వారు వెంటనే స్పందించి రూ.10 వేల సాయం అందజేశారు. సమితి అధ్యక్షులు రమణాచారి, లక్ష్మణ్, వేణుగోపాల్, శ్యామ్‌కుమార్, సీహెచ్ రవీందర్ పాల్గొన్నారు.

బస్టాండ్ ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారంలో ఏర్పాటు చేసిన బస్టాండ్‌ను గ్రామ సర్పంచ్ వారం లక్ష్మణ్ రావు ప్రారంభించారు. స్థానిక ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సులు, ఆటోల కోసం రోడ్డుపై వేచిచూడాల్సి వస్తోంది.వానాకాలం, ఎండాకాలంలో ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వీడీసీ ఆధ్వర్యంలో బస్టాండ్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ సుమలత గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ అంకాల గంగాధర్, ఉపసర్పంచ్ శంకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీధర్ పాల్గొన్నారు.

'మలేరియా'పై అవగాహన

ఖలీల్‌వాడి: నగరంలోని రైల్వే కాలనీలో ఆదివారం మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవిత మాట్లాడుతూ.. జ్వరం వచ్చినా, వాంతులు, కడుపునొప్పి ఉన్నా దగ్గరలోని డాక్టర్‌ను సంప్రదించి టెస్ట్ చేసుకోవాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ.. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటిని నిల్వ చేసుకోవద్దన్నారు. అంతేకాకుండా దోమ తెరలను అందరూ తప్పకవాడాలన్నారు.

మున్నూరుకాపు మండల కార్యవర్గం ఎన్నిక



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి)లో మున్నూరుకాపు మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా గుత్ప రఘు పటేల్(బోర్గాం(పి)), ప్రధానకార్యదర్శిగా తడుక సాయిరెడ్డి(కులాస్‌పూర్), కోశాధికారిగా బొడ్డు రఘు(సిర్పూర్), ఉపాధ్యక్షులుగా బొడ్డు గణేష్, గోపి, మహేష్, తదితరులు ఎన్నికయ్యారు.

'దళిత బంధు'లో అవినీతిని బహిర్గతం చేయాలి



నిజామాబాద్‌నాగారం: దళిత బంధు పథకంలో జరిగిన అవినీతిని బహిర్గతం చేయాలని, అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే బర్తరఫ్ చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పులాంగ్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ప్లీనరీ సభలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేలు దళిత బంధు పథకంలో కమీషన్లు తీసుకున్నట్లు తెలిసిందని వ్యాఖ్యానించారని, దీనిపై గవర్నర్ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు గంధమాల నాగభూషణం, ప్రమోద్, యమున, సంతోష్, శ్రీరాములు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కరువు

- సౌకర్యాలకు నోచుకోని ఇందిరమ్మ కాలనీలు
- 15 ఏళ్లు గడుస్తున్నా ఇంటి నంబర్లు కేటాయించని అధికార యంత్రాంగం
- సీసీ రోడ్లు, డ్రైనేజీలు శూన్యం



నల్లవెల్లి గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ

ఇందల్వాయి: నిరుపేద ప్రజలకు పక్కా ఇళ్లు ఇర్పించి ఇవ్వాలనే ఉద్దేశంతో 2008లో అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం భూములను సేకరించి ఇందిరమ్మ కాలనీలు ఏర్పాటు చేసి ఉచిత ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంతో పాటు, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించింది. దీంతో చాలా మంది పేద ప్రజలు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి, సిర్నాపల్లి గ్రామాల్లో ఏర్పాటైన ఇందిరమ్మ కాలనీల్లో ఇప్పటి వరకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. కనీసం ఇంటి నంబర్లు కూడా కేటాయించలేదు. రోడ్లు, డ్రైనేజీలు లేక వర్షాకాలం కాలనీ మొత్తం బురదమయంగా మారి ముంపుకు కూపాలుగా మారుతున్నాయి. సమస్యల పరిష్కారానికి ఇంటి పన్నులు, క్రమబద్ధీకరణ చార్జీలు కట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ కాలనీల్లో సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

పట్టించుకునేవారు లేరు



నల్లవెల్లి గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో పదేళ్లుగా నాతో పాటు మరో 20 మంది నివాసం ఉంటున్నారు. మరి కొంత మంది ఇళ్లు కట్టుకుంటున్నారు. సౌకర్యాలు కల్పించాలని వినతి ప్రతాలు అందించినా ఎవరూ స్పందించడం లేదు. వానాకాలంలో పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోంది.

– నంబరి గంగారాం, నల్లవెల్లి

ఇంటి నంబర్లు పొందలేకపోతున్నాం



సిర్నాపల్లి గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో సుమారు 70 కుటుంబాలు ఉంటున్నాయి. కనీస సౌకర్యాలతో పాటు ఇంటి నంబర్లు కేటాయించక పోవడం వల్ల ప్రభుత్వం జారీ చేసే గుర్తింపు కార్డుల్లో పాత ఇంటి నంబర్లు,లేదా గతంలో అద్దెకు ఉంటున్న ఇంటి నెంబర్లు ఉండటంతో ఇబ్బందులు కలుగుతున్నాయి.

–గోపి, సిర్నాపల్లి

ధ్రువపత్రాలుంటే ఇంటి నంబర్లు కేటాయిస్తాం



ఇందిరమ్మ కాలనీల్లో చాలామంది లబ్ధిదారులు ఇళ్ల స్థలాలను అమ్ముకున్నారు. ఈ కారణంగా ఇంటి నంబర్లు కేటాయించడం వీలు కావడం లేదు. మొదటి లబ్ధిదారులు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన ధ్రువపత్రాలను గ్రామ పంచాయతీ సెక్రటరీకి అందజేస్తే వెంటనే ఇంటి నంబరు కేటాయిస్తారు. విక్రయించిన ఇంటి స్థలాలపై విచారణ చేపట్టి గ్రామ సభల ద్వారా అర్హులందరికి ఇళ్ల పట్టాలు ఇచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. పట్టాల పంపిణీ పూర్తయిన తర్వాత సౌకర్యాల కల్పనపై దృష్టి సారిస్తాం.

–జయసుధ, జిల్లా పంచాయతీ అధికారి

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) 5వ డివిజన్‌లో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం 330వ ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైదిక పురోహితులు బ్రహ్మ శ్రీ కత్రోజు నర్సయ్య చారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కొనసాగాయి. భూత భవిష్యత్ వర్తమాన కాలంలో కాలజ్ఞానాన్ని వివరించిన గొప్ప తాత్వికవేత్త, యుగ పురుషులు, వీర బ్రహ్మేంద్రుల స్వామి వారు అని కొనియాడారు. అనంతరం యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆధ్యాత్మికం

ధర్మారం(బి)లో..

డిచ్‌పల్లి: ధర్మారం(బి) పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వర్రావు, పూర్ణయ్య, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో ..



ధర్పల్లి: మైలారంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్వామి వారికి యజ్ఞం, పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గురుజాల శేఖర్, గణేష్ తదితరులున్నారు.

ఘనంగా పోచమ్మ పండుగ



సిరికొండ: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించనున్న ఎల్లమ్మ ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ పండుగను జరిపారు. ఇంటికి ఒక బోనం తీసి పోచమ్మ తల్లికి సమర్పించారు. రాజగణేష్ గౌడ్, రామస్వామిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిగా మోదీ ఉండటం అదృష్టం

సుభాష్‌నగర్: భారతదేశానికి ప్రధానిగా నరేంద్ర మోదీ ఉండటం మనందరి అదృష్టమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం బీజేపీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో కార్యాలయంలో ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల ఇబ్బందులు తెలుసుకునేందుకు మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేదల కోసం ప్రధాని మోదీ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. అంతేగాకుండా ఉజ్వల యోజన, జన్ ధన్ యోజన, ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370 రద్దు, ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. 100వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఎన్నో విషయాలను ప్రజలకు వివరించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు వెంకటరమణ, నాయకులు సత్యప్రసాద్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, లాభిశెట్టి శ్రీనివాస్, పుర ప్రముఖులు, డివిజన్‌వాసులు పాల్గొన్నారు.



మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ

భారతీయుల మనస్సుతో ముడిపడిన మన్‌కీబాత్

మన్ కీ బాత్ కార్యక్రమం ప్రజల మనస్సును కట్టిపడేసిందని, అంతరించి పోతున్న రేడియో వ్యవస్థకు ఊపిరిపోశారని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్ పేర్కొన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం నాగారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. నాయకులు కోడూరు నాగరాజు, యెండల సుధాకర్, ఆది నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా మాయావార్ రాజేశ్వర్



నిజామాబాద్‌నాగారం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన మాయావార్ రాజేశ్వర్‌ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. తనకు ఈ పదవి ఇచ్చినందుకు ఆర్ కృష్ణయ్యకు, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

పాముల బస్తీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బత్తుల కిష్టయ్య



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పాముల బస్తీ మాల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా బత్తుల కిష్టయ్య ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీలో సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. భారీ మెజార్టీతో అధ్యక్షులుగా బత్తుల కిష్టయ్య, కార్యదర్శిగా బండి బాల కృష్ణ, కోశాధికారిగా కొప్పు చంద్రశేఖర్‌లను ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

మతాలకు అతీతంగా కలిసి ఉండాలి

ఆర్మూర్: హిందూ, ముస్లింలు కుల మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని బీఆర్ఎస్ నాయకుడు ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ఆర్మూర్‌లోని సైదాబాద్ కాలనీ ఉర్దూ ఘర్‌లో జమాతే ఇస్లామి హింద్ (జేఐహెచ్) ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వెలుగు ఉపన్యాసకుడు గొసుర్ అహ్మద్ రంజాన్ మాసం విశిష్టత గురించి వివరించారు.

100 ఎపిసోడ్లు 100 పుస్తకాలతో సమానం

సుభాష్‌నగర్: మన్ కీ బాత్ 100 ఎపిసోడ్లు 100 పుస్తకాలతో సమానమని, 100వ ఎపిసోడ్‌లో ప్రధానమంత్రి చెప్పిన విషయాలను పుస్తక రూపంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్ అన్నారు. ఆదివారం నాగారంలోని గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏ ఒక్క ఎపిసోడ్‌లో కూడా రాజకీయాలు మాట్లాడలేదని, పీపుల్స్ పద్మ అవార్డులు, స్వచ్ఛభారత్, ఫిట్ ఇండియా, యోగా దినోత్సవం లాంటి ఎన్నో విశేషాలను దేశ ప్రజలకు అందించారని పేర్కొన్నారు. వందో ఎపిసోడ్‌ను తప్పనిసరిగా వినాలని ఆమె కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా యువజన అధికారిణి శైలి

మేడే స్ఫూర్తితో హక్కులను సాధించుకుందాం



ఆర్మూర్ పట్టణంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దాసు, ఇతర నాయకులు

– ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దాసు

ఆర్మూర్: మేడే స్ఫూర్తితో పోరాడి గ్రామ పంచాయతీ కార్మికుల హక్కులను సాధించుకుందామని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దాసు పిలుపునిచ్చారు. ఆర్మూర్ పట్టణం ఆదర్శనగర్ కాలనీలో గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్మికులంతా 137వ మేడేను ఘనంగా నిర్వహించాలని కోరారు. అనంతరం మేడే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జరంకి వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్, భానుచందర్, శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

కోనేరు అభివృద్ధికి చర్యలు



కోనేరును పరిశీలిస్తున్న గ్రామస్తులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారంలో శిథిలావస్థకు చేరిన కోనేరు అభివృద్ధికి ఆదివారం చర్యలు ప్రారంభించారు. కోనేరు చుట్టూ ప్రహరీగోడను నిర్మించేందుకు గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఉప సర్పంచ్ శంకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, నాయకులు గోపాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేశారు. ప్రాచీనకాలంలో నిర్మించిన ఈ కోనేరులో గణేష్ విగ్రహాలు, బతుకమ్మలు నిమజ్జనం చేస్తారు. కోనేరు చుట్టూ పరిసరాలు సరిగ్గా లేకపోవటంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో కోనేరును అభివృద్ధి చేయాలని సంకల్పించి పనులు మొదలుపెట్టారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించండి



దుబ్బాకలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు



ఘన్‌పూర్ కొనుగోలు కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

ధర్పల్లి: అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. దుబ్బాకలో ఏఐకేఎంఎస్ నేతలు ఆదివారం పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు.

తేమ పేరుతో రైతులకు ఇబ్బందులు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఘన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సిబ్బంది తేమ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఆదివారం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం ఇన్‌చార్జి రవీందర్ రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. వరి ధాన్యం కాంటా వేయాలంటే తేమ శాతం 17 శాతం ఉండాలని చెబుతూనే తన వద్దకు మాత్రం తేమ శాతం 34 వచ్చినా కాంటా వేసుకుని ధాన్యాన్ని సంచుల్లో నింపాడని ఆరోపించారు. ఈ విషయాన్ని తాము సొసైటీ సీఈవో కిషన్‌కు సమాచారం ఇవ్వగా ఆయన వచ్చి సిబ్బంది రవీందర్‌కు వత్తాసు పలకడం శోచనీయమన్నారు.

దెబ్బతిన్న పంటల వివరాలు నమోదు

ధర్పల్లి: కొట్టాల్‌పల్లిలో దెబ్బతిన్న పంటలను ఆదివారం ఏవో ప్రవీణ్ పరిశీలించారు. అనంతరం పంట నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేశారు. పూర్తిస్థాయిలో నష్టపోయిన పంటల వివరాలను సేకరించిన అనంతరం ఉన్నతాధికారులకు నివేదికను పంపనున్నట్లు ఏవో తెలిపారు.

ధర్పల్లిలో దెబ్బతిన్న వరి

ధర్పల్లి: మండల కేంద్రం శివారులో ఆదివారం కురిసిన వడగండ్ల వాన వల్ల కోతకు వచ్చిన వరి పంటలు దెబ్బతిన్నాయి. గింజలు పూర్తిగా రాలిపోయాయి. గంగాధర్ అనే కౌలు రైతుకి చెందిన 9 ఎకరాలలో వేసిన వరి పంట వడగండ్లకు పూర్తిగా దెబ్బతిన్నది. చేతికొచ్చిన పంట నాశనం కావడంతో రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని ఆయన కోరారు.



కొట్టాల్‌పల్లిలో పంట వివరాలు నమోదు చేస్తున్న అధికారులు



ధర్పల్లిలో దెబ్బతిన్న పంట పొలాలు

ఇంధన వనరులు పొదుపుగా వాడుకోవాలి



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న డీలర్లు

సుభాష్‌నగర్: ఇంధన వనరులను పొదుపుగా వాడుకోవాలని, పర్యావరణ కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతుందని ప్రముఖ పిల్లల వైద్యుడు శ్రీశైలం పేర్కొన్నారు. ఆదివారం హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాక్ష్యం -2023 కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాత కలెక్టరేట్ చౌరస్తా నుంచి నిఖిల్‌సాయి హోటల్ చౌరస్తా వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ శ్రీశైలం మాట్లాడుతూ.. కాలుష్యం పెరిగిపోవడం వల్ల ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని అన్నారు. అకాల వర్షాలు, వడగళ్లు, అధిక ఉష్ణోగ్రతలు, తదితర విపత్తుల బారిన పడకుండా ఉండేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్, కిరోసిన్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. హెచ్‌పీ సేల్స్ ఆఫీసర్లు యతేంద్ర తోమ, బలరాం, పెట్రోల్, గ్యాస్ డీలర్లు శ్రీకాంత్‌రెడ్డి, విజయ్‌నాథ్, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

సమాచారం..

నేడు రక్తదాన శిబిరం

నిజామాబాద్‌నాగారం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు న్యాయ సేవాధికార సంస్థ కాన్ఫరెన్సు హాలులో మే డే సందర్భంగా సోమవారం ఉదయం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి ఆదివారం తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,150	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	57,303	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)


	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	35	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	15	30
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
చిక్కుడుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1– ఏజెంట్ – 10.15,4.25
పొన్నియన్ సెల్వన్ 2 – 1.15, 7.25, 10.35
స్క్రీన్-2– రా రా పెనిమిటి –11.00
విరూపాక్ష –1.25,7.30,10.25
కిస్ కా భాయ్– కిసి కీ జాన్ (హిందీ)–4.25
స్క్రీన్-3 – పొన్నియన్ సెల్వన్ 2 –10.20, 4.30
ఏజెంట్ –1.30,7.40,10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1– పొన్నియన్ సెల్వన్ 2 – 12.25, 7.00, 10.30 –విరూపాక్ష–3.55
స్క్రీన్-2– నిను(ఇంగ్లీష్) –1.05
ఏజెంట్ – 3.20, 6.40, 10.00
స్క్రీన్-3– ఈవిల్ డెడ్ రైజ్ (ఇం) – 2.35, 7.10
నిను(ఇంగ్లీష్) –4.55; విరూపాక్ష –9.30
స్క్రీన్-4– కిసి కా భాయ్ – కిసి కీ జాన్ – (హిందీ) –1.30,4.40,10.05
నిను(ఇంగ్లీష్) –7.50

దేవి – పొన్నియన్ సెల్వన్ 2
నటరాజ్ – కిసి కా భాయ్–కిసి కీ జాన్ (హిందీ)
లలితామహల్ – ఏజెంట్
విజయ్ – విరూపాక్ష